TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 91 | సోమవారం 19-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

- అక్కడ 15 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి
- మూసి కోసం తాము భారీ ప్యాకేజ్ తో ముందుకువెళ్లుతున్నాం
- అక్కడ ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం
- మీరు నదులు ప్రక్షాళన చేస్తే ఒప్పు..అదే మేం చేస్తే తప్పా
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి క్లాస్ పీకిన రేవంత్ రెడ్డి
- మహారాష్ట్రను దోచుకునేందుకు ఇద్దరు గుజరాతీలు రెడీ
- ఏక్‌నాథ్ షిండేని పావులా వినియోగించుకుంటున్న బిజెపి



# మీరు చేస్తే ఒప్పు మేం చేస్తే తప్పా

ముంబయి – గుజరాత్ లో సబర్మతి నది ప్రక్షాళన చేసినప్పుడు ప్రధాని నరేంద్ర మోడీ ని కిషన్‌రెడ్డి ఎందుకు ప్రశ్నించ లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని నిలదీశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆనాడు సబర్మతి ప్రక్షాళన కోసం ఏకంగా 15 వేల కుటుంబాలను మరోచోటికి తరలించినప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారంటూ ఫైర్ అయ్యారు. బీజేపీ నేతల బస్తీ నిద్రపై మహారాష్ట్రలో ఉన్న రేవంత్ అక్కడి మీడియాతో నేడు మాట్లాడుతూ, గుజరాత్ మోడల్ దేశానికి ఆదర్శమని బీజేపీ నేతలు చెబుతున్నారని.. మూసీ ప్రాజెక్ట్ విషయంలో మాత్రం రాష్ట్రంలో కమలనాథులు అడ్డుపడుతున్నారని అన్నారు.. మీరు ఏం చేసిన అది ఒప్పు, అదే పని మేం చేస్తే తప్పా అంటూ తెలంగాణ బిజెపి నేతలపై ఆయన రుసురుసలాడారు. మూసీ నది బాగుచేయడం బీజేపీ నేతలకు ఇష్టం లేదా అని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్ట్ వద్దంటున్నారంటే గుజరాత్ మోడల్ ఫెయిల్ అయినట్లేనా అని చురకలంటించారు.మహారాష్ట్ర ను దోచుకునేందుకు ఇద్దరు గుజరాతీలు వచ్చారని.. ధారావి ప్రాజెక్ట్ ను అడ్డు పెట్టుకుని పెద్ద మొత్తంలో లూటీ చేసేందుకు స్కెచ్ వేశారని ధ్వజమెత్తారు రేవంత్. మహారాష్ట్ర కు రావాల్సిన 17 కంపెనీలను ప్రధాని మోడీ మోసపూరితంగా గుజరాత్ కు తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఇక వారికి అవకాశం ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రజలు కూడా సిద్ధంగా లేరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు బీజేపీ ఏక్‌నాథ్ షిండేను పావుగా వాడుకుందని ఫైర్ అయ్యారు. వాస్తవాలు తెలుసుకున్న మరాఠ ప్రజలు బిజెపి కూటమిని ఓడించేందుకు సిద్దంగా ఉన్నారని రేవంత్ చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా కీలక పోస్ట్ పెట్టారు. రాష్ట్రంలో ఈ ఏడాది అత్యధికంగా వరి పంట సాగు జరిగిందని చెప్పారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టుతో సంబంధం లేకుండానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత తొలిసారి రికార్డు స్థాయిలో వరిధాన్యం పండిందని సిఎం తెలిపారు. ఈ సంవత్సరంలో 66.77లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగైందని, 153 లక్షల టన్నుల ఉత్పత్తి వచ్చిందనే వార్తను ఎక్స్ లో పోస్ట్ చేశారు. 'కాళేశ్వరం వల్లే వరిసాగు పెరిగిందన్న బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలైంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో నీటిని నిల్వ చేయకపోయినా రైతులు ఈ ఘనత.. వారి శ్రమ, చెమట, కష్టం ఫలితం తెలంగాణ రైతు దేశానికే గర్వకారణం. ఈ ఘనత సాధించిన ప్రతి రైతు సోదరుడికి హృదయపూర్వక అభినందనలు' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.కాగా, గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాళేశ్వరంలోని ప్రధాన బ్యారేజీ మేడిగడ్డ ప్రాజెక్టు మూడు పిల్లర్లు కుంగిన సంగతి తెలిసిందే.

# రామ్మూర్తినాయుడు అంత్యక్రియలు పూర్తి...



-తమ్ముడ్ని చివరిసారి చూసుకుని చంద్రబాబు భావోద్వేగం

-తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతూ రామ్మూర్తినాయుడు మృతి

- నారావారిపల్లెలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

-పాడె మోసిన చంద్రబాబు, నారా లోకేశ్

-భారీగా తరలి వచ్చిన జనం

సీఎం చంద్రబాబు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడి అంత్యక్రియలు పూర్తయ్యాయి. స్వగ్రామమైన నారావారిపల్లెలో ఆదివారం నాడు ప్రభుత్వ లాంఛనాల నడుమ అంత్యక్రియలు ముగిశాయి. అనారోగ్యంతో బాధపడుతున్న రామ్మూర్తినాయుడు హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. పార్థివదేహాన్ని ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుండి రేణిగుంటకు తీసుకొచ్చి, అక్కడి నుండి రోడ్డు మార్గాన నారావారిపల్లెకు తరలించారు. అభిమానులు, ఆప్తులు, బంధుమిత్రులు, నేతలు, ప్రజల సందర్శనార్థం నారావారిపల్లెలోని సీఎం చంద్రబాబు నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు. తమ్ముడ్ని చివరిసారి చూసుకుని చంద్రబాబు భావోద్వేగానికి గురయ్యారు. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ తో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ నేతలు, సినీ ప్రముఖులు రామ్మూర్తినాయుడుకి నివాళులర్పించారు. చంద్రబాబు, లోకేశ్, రామ్మూర్తినాయుడి కుటుంబ సభ్యులు ఇందిర, రోహిత్, గిరీశ్ లను పరామర్శించారు. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు భారీ జనసందోహం మధ్య రామ్మూర్తినాయుడి అంతిమయాత్ర ప్రారంభమైంది. రామ్మూర్తినాయుడుని చివరి చూపు చూసేందుకు జనం పెద్ద ఎత్తున

మిగతా 2లో



# 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం

రాష్ట్రంలోని 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు అయ్యాయని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి అనసూయ సీతక్క తెలిపారు. స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవన్‌లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల నుంచి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, వాటిని పరిశీలించి ప్రభుత్వం పాలనాపరమైన అనుమతులు జారీ చేసిందని వివరించారు. ఇందిరా మహిళా శక్తి భవన్‌లలో శిక్షణా కేంద్రం, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మార్కెటింగ్,కామన్ వర్క్ షెడ్, ఉత్పత్తుల ప్రదర్శన, సరస్ మేళాలు, జీవనోపాధి, ఆర్థిక కార్యకలాపాల నిర్వహణ వంటి కార్యకలాపాలు నిర్వహిస్తారని తెలిపారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ.5 కోట్లు చొప్పున మొత్తం రూ.110 కోట్ల అంచనా వ్యయంతో 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణానికి పరిపాలనాపరమైన అనుమతులు మంజూయ్యాయని తెలిపారు. ఈ ఏడాది 19న హన్మకొండ ఆర్ట్స్, సైన్స్ కాలేజీలో జరిగే ప్రజా పాలన విజయోత్సవ సభలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాలకు శంకు స్థాపన చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. ఇప్పటికి 10 జిల్లా కేంద్రాల్లోనే జిల్లా మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు ఉన్నాయని, మిగిలిన 22 జిల్లాల్లో జిల్లా మహిళా సమాఖ్యల కోసం ఇందిరా మహిళా శక్తి భవనాలు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.63 లక్షల ఎస్‌హెచ్‌జి సభ్యులు నెట్‌వర్క్‌వివిధ జీవనోపాధి కార్యకలాపాల ద్వారా రాష్ట్రంలోని స్వయం సహాయక

మిగతా 2లో

# ప్రభుత్వం మారిన ప్రభుత్వ అధికారులు మారలే

- యథేచ్ఛగా హెూటల్‌లలో సబ్సిడీ సిలెండర్ల సరఫరా

-అధికారులకు ఫిర్యాదు చేస్తే డిస్ట్రిబ్యూటర్ లకు సమాచారం

- అధికారులు అమ్యామ్యాలకు అమ్ముడుపోయారా...?

**జగిత్యాల బ్యూరో ( మన వెలుగు ) నవంబర్ 17 :** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు వేల సంఖ్యలో ఇండియన్ గ్యాస్, భారత్ గ్యాస్, హిందుస్థాన్ పెట్రోలియం గ్యాస్ (%నూ%) సబ్సిడీ సిలిండర్లు సరఫరా అవుతున్నాయి. కానీ అవి సక్రమంగా వినియోగదారులకు అందుతున్నా యంటే పొరపాటే. జిల్లావ్యాప్తంగా వేల సంఖ్యలో టీ స్టాల్స్ టిఫిన్ సెంటర్స్ హెూటల్ లలో చాలా మంది సబ్సిడీ సిలెండర్లు వాడుతున్నారు. హెూటల్ లలో సబ్సిడీ సిలెండర్లు వాడుతున్నారని అధికారులకు ఫిర్యాదు చేస్తే ఏకంగా అధికారులు స్థానిక డిస్ట్రిబ్యూటర్లకు సమాచారం అందిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అధికారు లు డిస్ట్రిబ్యూటర్ లతో కుమ్మక్కయ్యి లంచాలు తీసుకుం టున్నారని పలువురు బహిరంగంగానే చెపుతున్నారు. జిల్లాలో వందల సంఖ్యలో హెూటల్ లు ఉన్నాయి కానీ కమర్షియల్ సిలిండర్లు మాత్రం వాడటం లేదు. ప్రతి హెూటల్ లలో సబ్సిడీ సిలెండర్లు మాత్రమే సరఫరా అవుతున్నాయి. వీటిని నియంత్రించే అధికారులు మాత్రం కనిపించడం లేదు. ఒకవేళ అధికారులు వస్తే ముందుగానే గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసే డిస్ట్రిబ్యూటర్ కి సమాచా రం అందిస్తున్నారు. ఈ విషయం డెలివరీ బాయ్స్ కి డిస్ట్రిబ్యూటర్ సమాచారం అందించడంతో డెలివరీ బాయ్స్ ముందుగామే హెూటల్ యాజమాన్యాలకు సమాచారం అందిసున్నారు. దీనితో హెూటల్ యాజమాన్యాలు అప్రమత్తం అవుతున్నారు. వందల సంఖ్యలో పట్టుబ డవలసిన సబ్సిడీ సిలిండర్లు కేవలం పదుల సంఖ్యలోనే పట్టుబడటం విమర్శలకు దారితీస్తుంది. ఒక్క మెట్ పల్లి పట్టణం నుండి మూడు బొమ్మల మేడిపల్లి వరకు 134 టీ స్టాళ్లు టిఫిన్ సెంటర్లు హెూటల్ లు ఉన్నాయి. ఈ



హెూటల్స్ కు నిత్యం వందలాది సబ్సిడీ సిలిండర్లు ఆటోలో సరఫరా అవుతున్నాయి.ఈ సబ్సిడీ సిలెండర్లు పట్టణానికి పల్లెలకు ప్రభుత్వం అందిస్తున్న రేటుకే హెూటల్ లకు సరఫరా చేస్తున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేయాలని చూస్తే గ్యాస్ వినియోగదారుల కేంద్రాల ఫోన్ మాత్రం పనిచేయదు.ఏకంగా అధికారులకు ఫిర్యాదు చేస్తే మాత్రం గ్యాస్ సరఫరా చేస్తున్న డిస్ట్రిబ్యూటర్ లకు సమాచారం వెళ్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభయ హస్తం పథకంలో భాగంగా 500 రూపాయల సబ్సిడీ సిలెండర్ ఎవరి ఖాతాలోకి వెళ్తుంది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి కోట్లలో భారం నష్టం కలుగుతుంది. ప్రభుత్వం అందించే సబ్సిడీ సిలెండర్లు కానీ,రేషన్ బియాన్ని కాన్ని పట్టుకున్నామని అధికారులు ఫోటోలకు ఫోజులిస్తున్నారే తప్ప, బహిరంగం ప్రదేశాల్లో కమర్షియల్ సిలిండర్లకు బదులు సబ్సిడీ సిలిండర్లు వినియోగిస్తున్న హెూటల్ లపై అధికారులు చర్యలు తీసుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.15 రూపాయలకు ప్లేట్ ఇచ్చే టిఫిన్ సెంటర్ల నుండి 50 రూపాయలకు ప్లేట్ ఇచ్చే హెూటళ్ల వరకు సబ్సిడీ సిలిండర్లని వాడుతున్నారు. నిన్న మొన్నటి వరకు ఐదు రూపాయలు ఉన్న టీ ఇప్పుడు అధిక ధరల సాకుతో పది రూపాయలు చేసి అమ్ముతున్నా రు. ప్రభుత్వం ధరలు పెంచిందని సాకులు చెప్పేవాళ్లు ప్రభుత్వ సబ్సిడీ సిలెండర్లును ఎందుకు ఉపయోగిస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి, ఆమ్యా మ్యాలకు అమ్ముడు పోకుండా జిల్లా వ్యాప్తంగా టీ స్టాల్ మరియు టిఫిన్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# రామ్మూర్తినాయుడు అంత్యక్రియలు పూర్తి...

తరలివచ్చారు. తమ్ముడి పాడెను చంద్రబాబు మోశారు. లోకేశ్ కూడా చిన్నాన్న పాడెను మోశారు. తల్లిదండ్రులు అమ్మణ్ణమ్మ, ఖర్జూరనాయుడు అంత్యక్రియలు జరిగిన ప్రాంతంలోనే ప్రభుత్వ లాంఛనాలతో రామ్మూర్తినాయుడి అంతిమ సంస్కారాలు చేపట్టారు.చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే సీఎం నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు ఆదివారం ముగిశాయి. రామ్మూర్తి నాయుడు స్వగ్రామం నారావారిపల్లెలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు ముగిశాయి. రామ్మూర్తి నాయుడు పెద్ద కుమారుడు, సినీ హీరో నారా రోహిత్ తండ్రి పార్థివదేహానికి తలకొరివిపెట్టి అంత్యక్రియలు నిర్వహించారు. తల్లిదండ్రుల అంతిమ సంస్కారాలు నిర్వహించిన చోటే రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు జరిగాయి.హైదరాబాద్ బేగంపేట నుంచి ప్రత్యేక విమానంలో ఆదివారం ఉదయం రామ్మూర్తి నాయుడు పార్థివదేహాన్ని రేణిగుంట విమానాశ్రయానికి తరలించారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో నారావారిపల్లెకు తీసుకెళ్లారు. అదే విమానంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్, ఇతర బంధువులు వచ్చారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, కోడలు బ్రాహ్మిణి, మనుమడు దేవాన్ష్ ఇతర కుటుంబ సభ్యులు నారావారిపల్లెకు వచ్చారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి చంద్రబాబుతోపాటు మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణ సైతం గ్రామానికి చేరుకున్నారు. అంతిమయాత్రలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, కుటుంబ సభ్యులు పాడె మోశారు. మందకృష్ణ మాదిగ డప్పు కొట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు. .నారావారిపల్లెలో మ్మూర్తి పార్థివదేహాన్ని ప్రజాప్రతినిధులు, నేతలు, ప్రజల సందర్శనార్థం ఉంచారు. దీంతో అభిమానులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు , పలువురు ప్రముఖులు తరలివచ్చి అంజలి ఘటించారు. తమ అభిమాన నాయుకుడిని కడసారి చూసుకోవడానికి అధిక సంఖ్యలో ప్రజలు, రాజకీయ నాయకులు తరలివచ్చారు. రామ్మూర్తి నాయుడు పార్థివదేహం వద్ద నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రామ్మూర్తి నాయుడు పార్థివదేహం వద్ద ప్రజాప్రతినిధులు, సినీ నటులు నివాళులు అర్పించారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, సినీనటులు మోహన్ బాబు, మంచు విష్ణు, రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే చదలవాడ కృష్ణమూర్తి, మహారాష్ట్ర





గవర్నర్ రాధాకృష్ణన్, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నివాళులు అర్పించారు.మహారాష్ట్ర గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆదిమూలం, అమరనాథ్ రెడ్డి,గురజాల జగన్మోహన్, బొజ్జల సుధీర్ రెడ్డి, కె.రామకృష్ణ, కె.రామకృష్ణ, కె.మురళీమోహన్, గాలి భాను ప్రకాష్, మాజీ రాజ్యసభ సభ్యులు యం.మోహన్ బాబు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, మాజీ ఎమ్మెల్యేలు మోహన్, శ్రీనాథ్ రెడ్డి. ఏ.ఎస్.మనోహర్, చదలవాడ కృష్ణమూర్తి, ఎస్ సి వి నాయుడు, ప్రముఖ సినీ ప్రముఖులు రాజేంద్రప్రసాద్, మంచు మనోజ్, నాగ సౌర్య, టీటీడీ పాలక మండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి, ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, చుట్టుపక్కల గ్రామస్తులు నారా రామ్మూర్తి నాయుడు పార్థవదేహాన్ని సందర్శించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఖనిజ సంపదపై బీజేపీ కన్ను

జనాభా నిష్పత్తి ప్రకారం వనరులు, సంపద పంచేందుకు తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభించామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే క్యాబినెట్లో తీర్మానం చేశామని, ఆ తర్వాత అసెంబ్లీలో ఏకగ్రీవంగా కుల గణనకు బిల్లు పాస్ చేయించామని.. ప్రస్తుతం తెలంగాణలో శరవేగంగా సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని తెలిపారు.

జారండ్ రాష్ట్రంలోనూ ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే.. ఇక్కడి సంపద ఈ ప్రాంత వాసులకే పంచుతామని అందుకు ఇక్కడ కూడా సమగ్ర కుటుంబ సర్వే చేపడతామని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా సంపద ఎవరి వద్ద ఉంది, ఉద్యోగాలు ఎవరికి వచ్చాయి వంటి అన్ని వివరాలు తెలుస్తాయి అన్నారు.ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ సైనికుడిగా, మీ అందరితో ఇక్కడ మాట్లాడడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను, జారండ్ రాష్ట్ర పార్టీకి సేవ చేసే అవకాశాన్ని కల్పించిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి ధన్యవాదాలు అన్నారు.తాను 20 ఏళ్లకు పైగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేతగా , ప్రస్తుతం డిప్యూటీ సీఎం గా వివిధ హోదాల్లో పనిచేస్తున్నానని తెలిపారు. జారండ్ తరహా లోనే తెలంగాణ ప్రజలు మా నీళ్లు, నిధులు, నియామకాలు మాకు కావాలని సుదీర్ఘ పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నారని వివరించారు.ప్రత్యేక రాష్ట్రాన్ని మొదట 10 సంవత్సరాల పాటు పాలించిన వారు రాష్ట్ర సంపద, వనరులను దోచుకున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల ముందు నాలుగు నెలలపాటు విరామం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా తాను మహా పాదయాత్ర నిర్వహించానని వివరించారు.తెలంగాణ రాష్ట్ర వనరులు, సంపదను 10 ఏళ్లు పాలించిన వారు ఎలా దోచుకున్నారో ప్రజలందరికీ వివరించానని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్ర సంపదను సామాన్యులకు పొందుతామని తెలిపాం, అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను ఒకటి తరువాత ఒకటి అమలు చేస్తున్నామని తెలిపారు.విద్యుత్ శాఖ మంత్రిగా 200 యూనిట్ల వరకు గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు ఉచితంగా విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ పథకాలు చేపట్టామని తెలిపారు.జారండ్ రాష్ట్రంలోనూ మహాకూటమి అధికారంలోకి రాగానే తెలంగాణ తరహాలో ఏడు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మహాకూటమి అధికారులకు రావడం ఖాయం, చివరి రెండు రోజులు మహాకూటమి, నాయకులు కార్యకర్తలు అవిశ్రాంతంగా శ్రమించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధైర్యంగా సమిష్టిగా ప్రచారం చేసి ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు నిజాం అన్సారి, మహేష్ సింగ్, గులాబ్ హుస్సేన్ తోపాటు స్థానిక కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.బిజెపికి ఝూరండ్ ప్రజలపై ప్రేమ లేదని, ఇక్కడి ఖనిజ సంపద పై కన్ను వేసిందని స్టార్ క్యాంపెయినర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన జారండ్ రాష్ట్రం బొకారో నియోజకవర్గంలోని శివండి, దుంది బజార్, ఆజాద్ నగర్ తదితర బ్లాక్‌లలో ఇండియా కూటమి పక్షాన ప్రచారం నిర్వహించారు.

జారండ్ రాష్ట్రంలోని అపార ఖనిజ సంపదను అదానీ, అంబానీ లకు అప్పగించేందుకు బిజెపి ప్రయత్నం చేస్తోందని వివరించారు. మీ బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మీ సంపదను, వనరులను కాపాడే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జనాభా నిష్పత్తి ప్రకారం ఈ దేశ వనరులు పంచాలని మన ప్రియతమ నేత రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలోనూ ఎన్నికల ముందు ఇదే ప్రధాన అస్త్రంగా ప్రచారం చేశామని, ఆ రాష్ట్ర ప్రజలు గుర్తించి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం జనాభా నిష్పత్తి ప్రకారం వనరులు, సంపద పంచేందుకు తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభించామని వివరించారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే క్యాబినెట్లో తీర్మానం చేశామని, ఆ తర్వాత అసెంబ్లీలో ఏకగ్రీవంగా కుల గణనకు బిల్లు పాస్ చేయించామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో శరవేగంగా సమగ్ర కుటుంబ సర్వే జరుగుతోందని తెలిపారు. జారండ్ రాష్ట్రంలోనూ ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే ఇక్కడి సంపద ఈ ప్రాంత వాసులకే పంచుతామని, అందుకు ఇక్కడ కూడా సమగ్ర కుటుంబ సర్వే చేపడతామని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా సంపద ఎవరి వద్ద ఉంది, ఉద్యోగాలు ఎవరికి వచ్చాయి వంటి అన్ని వివరాలు తెలుస్తాయన్నారు. ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ సైనికుడిగా, మీ అందరితో ఇక్కడ మాట్లాడడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని, జార౦ండ్ రాష్ట్ర పార్టీకి సేవ చేసే అవకాశాన్ని కల్పించిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి ధన్యవాదాలు అన్నారు. తాను 20 ఏళ్లకు పైగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేతగా, ప్రస్తుతం డిప్యూటీ సీఎం గా వివిధ హోదాల్లో పనిచేస్తున్నానని తెలిపారు.

జారండ్ తరహా లోనే తెలంగాణ ప్రజలు మా నీళ్లు, నిధులు, నియామకాలు మాకు కావాలని సుదీర్ఘ పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నారని వివరించారు.ప్రత్యేక రాష్ట్రాన్ని మొదట 10 సంవత్సరాల పాటు పాలించిన వారు రాష్ట్ర సంపద, వనరులను దోచుకున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల ముందు నాలుగు నెలలపాటు విరామం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా తాను మహా పాదయాత్ర నిర్వహించానని వివరించారు. తెలంగాణ రాష్ట్ర వనరులు, సంపదను 10 ఏళ్లు పాలించిన వారు ఎలా దోచుకున్నారో ప్రజలందరికీ వివరించానని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్ర సంపదను సామాన్యులకు పొందుతామని తెలిపామన్నారు. అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను ఒకటి తరువాత ఒకటి అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ శాఖ మంత్రిగా 200 యూనిట్ల వరకు గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు ఉచితంగా విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ పథకాలు చేపట్టామని తెలిపారుజారండ్ రాష్ట్రంలోనూ మహాకూటమి అధికారంలోకి రాగానే తెలంగాణ తరహాలో ఏడు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మహాకూటమి అధికారులకు రావడం ఖాయమని, చివరి రెండు రోజులు మహాకూటమి, నాయకులు కార్యకర్తలు అవిశ్రాంతంగా శ్రమించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధైర్యంగా సమిష్టిగా ప్రచారం చేసి ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు నిజాం అన్సారి, మహేష్ సింగ్, గులాబ్ హుస్సేన్ తోపాటు స్థానిక కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఢిల్లీలో కొనసాగుతున్న తీవ్ర వాయు కాలుష్యం

దేశ రాజధాని ఢిల్లీలో వాయునాణ్యత రోజురోజుకూ క్షీణిస్తోంది. వరుసగా ఐదో రోజు ఆదివారం వాయు నాణ్యత సూచీ 428గా నమోదై ఢిల్లీని తీవ్ర కేటగిరిలో చేర్చింది. సిస్టమ్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రీసెర్చ్ (ఎస్ఎఎఫ్ఎఆర్ ) ప్రకారం నగరం మొత్తం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఉదయం 8 గంటలకు ప్రమాదకర స్థాయిలో 409 వద్ద నమోదైంది. ఇది ఢిల్లీ ప్రజలకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను తెచ్చిపెడుతుంది. మరోవైపు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) ప్రకారం ఆదివారం ఢిల్లీ లోని 14 చోట్ల ఎక్యుఐ స్థాయిలు 400 దాటడం విశేషం. వాయు కాలుష్యంతో విమాన సర్వీసులపై ప్రభావం పడినట్టు అధికారులు పేర్కొన్నారు. ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో పొగమంచు దట్టంగా కమ్ముకోవడంతో 800 మీటర్ల మేర దృశ్యాలు కనిపించని పరిస్థితి నెలకొంది. దీంతో 107 విమాన సర్వీసులు ఆలస్యమయ్యాని, మూడు రద్దు అయ్యాయని ఫ్లైట్ రాడార్ సంస్థ వెల్లడించింది.ఈ పరిస్థితులపై ఢిల్లీ ఎయిర్‌పోర్ట్, విమానయాన సంస్థలు ప్రయాణికులను అప్రమత్తం చేశాయి. వాతావరణ శాఖ వివరాల ప్రకారం జాతీయ రాజధాని ప్రాంతాల్లోని అనేక మానిటరింగ్ స్టేషన్లలో వాయు నాణ్యత సూచీ 400 పైనే నమోదైంది. బవానాలో అత్యధికంగా 471, అశోక్ విహార్, జహంగీర్‌పురిలో 466, ముండ్కా, వజీర్‌పుర్‌లో 463 గా వాయు నాణ్యత సూచీ నమోదయ్యింది. దీంతో ఈ ప్రాంతాలు " సీవియర్ ప్లస్" వాయు నాణ్యత కేటగిరి లోకి పడిపోయాయని అధికారులు పేర్కొన్నారు. ఢిల్లీలో కాలుష్య స్థాయిలు విపరీతంగా పెరుగుతుండడంతో ప్రజలు శ్వాసకోశ, కంటి సమస్యల బారిన పడే అవకాశం ఉందని , ఇతర అనారోగ్య సమస్యలూ రావొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. దేశ రాజధానిలో వాయు కాలుష్యం తీవ్రత ఇలాగే పెరిగితే అత్యవసరం కాని నిర్మాణాలు, కూల్చివేతలపై నిషేధం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు ఢిల్లీ లోని నోయిడా, గురుగ్రామ్, ఘజియాబాద్, ఫరీదాబాద్‌ల్లో వరుసగా



వాయునాణ్యత సూచీ 308, 307, 372,260గా నమోదయ్యింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇది వాయు నాణ్యతలో స్వల్ప మెరుగుదలను సూచిస్తోంది.కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలు అనవసరంగా ఇళ్ల నుంచి బయటకు రావద్దని ప్రభుత్వం హెచ్చరించింది. ఢిల్లీలో ఐదో తరగతి వరకు పిల్లలకు తరగతులు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నారు. మరోవైపు 6 వ తరగతి వరకు పిల్లలకు పాఠశాలల్లో మాస్కులు ధరించడం తప్పనిసరి చేశారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఢిల్లీ ప్రభుత్వం అనేక చోట్ల నీటిని చల్లుతోంది. ఈ నేపథ్యంలో రాజధానిలో జిఆర్ఎపి3 నిబంధనలు అమలు చేస్తున్నారు. ఈ నిబంధనల ప్రకారం ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో అన్ని రకాల నిర్మాణాలు , మైనింగ్, కూల్చివేతలు నిషేధించారు. ఇతర రాష్ట్రాల వాహనాలపై నిషేధం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బీఎస్3 పెట్రోల్, బీఎస్4డీజిల్ వాహనాలపై ఢిల్లీలో నిషేధం విధించారు. ఢిల్లీలో కాలుష్య కారక పారిశ్రామిక యూనిట్లు, థర్మల్ పవర్ ప్లాంట్లు కూడా రద్దయ్యాయి. తాండూర్‌లో బొగ్గు, కలప వాడకంపై నిషేధం వంటి పలురకాల చర్యలను అమలు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించిన వారు మోటారు వాహనాల చట్టం (1988 లోని సెక్షన్ 194(1) ప్రకారం జరిమానాలను ఎదుర్కొంటారు. ఇందులో రూ. 20.000 వరకు జరిమానా ఉంటుంది. అయినప్పటికీ కాలుష్యం మాత్రం 400 స్థాయి నుంచి తగ్గడం లేదు.

## తెలంగాణలో కొత్త ఈవీ పాలసీ...

హైదరాబాద్: తెలంగాణలో విద్యుత్ వాహనాలకు సంబంధించి నూతన పాలసీ తీసుకువచ్చారు. ఆ కొత్త ఈవీ పాలసీ రేపటి (నవంబరు 18) నుంచే అమలు కానుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు ఈ కొత్త ఈవీ పాలసీ ఉపకరిస్తుందని తెలిపారు. ఢిల్లీ తరహాలో వాయు కాలుష్యం పరిస్థితులు హైదరాబాదులో ఏర్పడకూడదన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు విద్యుత్ ఆధారిత వాహనాలు ఉపయోగించడం ద్వారా కాలుష్యం తగ్గుతుందని అన్నారు. తాజా ఈవీ పాలసీ ప్రకారం... ఫోర్ వీలర్ ఈవీలు, టూ వీలర్ ఈవీలు, కమర్షియల్ ఈవీలకు 100 శాతం పన్ను మినహాయింపు ఉంటుందని వెల్లడించారు. అంతేకాకుండా... రిజిస్ట్రేషన్ ఫీజు కూడా మినహాయింపు ఇస్తున్నామని చెప్పారు.ఈ నూతన ఈవీ పాలసీ 2026 డిసెంబరు 31 వరకు అమల్లో ఉంటుందని తెలిపారు.

# ఢిల్లీ ఆప్ ప్రభుత్వంలో కలకలం...

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా... ఆప్ పై ఈ పరిణామం ప్రభావం చూపనుంది. కైలాస్ గెహ్లాట్ ఇవాళ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కు లేఖ రాశారు. కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు నివాసం ఉన్న భవనానికి రూ.45 కోట్లతో పునరుద్ధరణ పనులు అవసరమా అని తన లేఖలో ప్రశ్నించారు. ఆమ్ ఆద్మీ పార్టీకి ఇవాళ ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయని, ఈ సవాళ్లు బయటి నుంచి కాదని, పార్టీలోనే అని స్పష్టం చేశారు. ప్రజల పట్ల మన నిబద్ధతను రాజకీయ ప్రయోజనాలు తొక్కేస్తున్నాయి... ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కావడంలేదు అంటూ కైలాస్ గెహ్లాట్ తన లేఖలో విమర్శనాస్త్రాలు సంధించారు.ఢిల్లీ రవాణా శాఖ మంత్రి కైలాస్ గెహ్లాట్ సొంత ప్రభుత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఇవాళ ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆప్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ప్రజాసంక్షేమం బాట నుంచి దారితప్పిందని ఆరోపిస్తూ, ఇకపై మంత్రిగా కొనసాగలేనంటూ కైలాస్ గెహ్లాట్ రాజీనామా ప్రకటన చేశారు. అంతేకాదు, పార్టీకి కూడా రాజీనామా చేస్తున్నట్టు వెల్లడించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా... ఆప్ పై ఈ పరిణామం ప్రభావం చూపనుంది. కైలాస్ గెహ్లాట్ ఇవాళ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కు లేఖ రాశారు. కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు నివాసం ఉన్న భవనానికి రూ.45 కోట్లతో పునరుద్ధరణ పనులు అవసరమా అని తన లేఖలో ప్రశ్నించారు. ఆమ్ ఆద్మీ పార్టీకి ఇవాళ ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయని, ఈ సవాళ్లు బయటి నుంచి కాదని, పార్టీలోనే అని స్పష్టం చేశారు. ప్రజల పట్ల మన నిబద్ధతను రాజకీయ ప్రయోజనాలు తొక్కేస్తున్నాయి... ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కావడంలేదు అంటూ కైలాస్ గెహ్లాట్ తన లేఖలో విమర్శనాస్త్రాలు సంధించారు.

సంఘాలకు సాధికారత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి విధానాన్నిఅమలు పరుస్తోందని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 63 లక్షల కంటే ఎక్కువ మంది సభ్యులతో ఎస్‌హెచ్‌జిలు అతి పెద్ద నెట్‌వర్క్ కలిగి ఉందన్నారు. పొదుపు, బ్యాంకు లింకేజీ నుండి జీవనోపాధి కార్యక్రమాల ద్వారా ఆర్థిక సాధికారతతో పాటు సంపద సృష్టి జరుగుతుందని ప్రభుత్వం నమ్ముతోందని వివరించారు. అందుకే స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం జిల్లా సమాఖ్య కోసం జిల్లాల ప్రధాన కార్యాలయంలో ఆఫీస్-కమ్-ట్రైనింగ్ భవనాల నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించిందని పేర్కొన్నారు.

## ఇదెక్కడి దోపిడీ రా మావా.! ఫోన్ ఎత్తిన పాపానికి రూ.4లక్షలు హాంఫట్..ఎలా జరిగిందంటే?



ఉమ్మడి పాలమూరు జిల్లా వాసులను సైబర్ నేరాలు తెగ కలవరపెడుతున్నాయి. నగదు దోపిడీకి కొత్త తరహా పంథాను ఎంచుకున్నారు కేటుగాళ్లు.. అధిక లావాదేవీలు చేసే వారిని గుర్తించి టార్గెట్ చేస్తున్నారు. డ్రగ్స్ రవాణా చేస్తున్నారని చెప్తూ బాధితులకు దడ పుట్టిస్తున్నారు. లక్షల రూపాయలను కొట్టేస్తూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు.మహబూబ్‌నగర్ జిల్లాలో వరుస సైబర్ మోసాలు కలకలం రేపుతున్నాయి. రోజుకో కొత్త రకం మోసంతో అమాయక ప్రజల బ్యాంక్ ఖాతాలను కొల్లగొడుతున్నారు సైబర్ నేరగాళ్లు..నేరగాళ్లు దోపిడి చేయడానికి రకరకాల మార్గాలను ఎంచుకుంటున్నారు. మొన్నటి వరకు %ూాఖ% ఫైల్స్, %ూా% లతో లూటీ చేసిన కేటుగాళ్లు.. ఇప్పుడు ఏకంగా పోలీసుల అవతరమెత్తుతున్నారు. విచారణల పేరుతో ఖాతాల్లోకి లాగిన్ అయ్యి.. దోపిడీ చేస్తున్నారు. గడచిన కొన్ని రోజులుగా డిజిటల్ అరెస్టుల పేరుతో సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయి. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, ఎక్కువ మొత్తంలో నగదు ట్రాన్స్ఫర్ చేసే వాటిని టార్గెట్ చేసుకొని.. లక్షల్లో డబ్బులను కాజేస్తున్నారు. ముంబై నుంచి కాల్ చేస్తున్నాం.. నీ పేరు మీద ఉన్న పార్శిల్‌లో కొన్ని వస్తువులతో పాటు.. నిషేధిత డ్రగ్స్ లభించాయి. మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేస్తున్నామని భయపెట్టిస్తారు. ఈ గ్యాప్‌లోనే మా డీసీపీకి కాల్ చేస్తున్నాం మాట్లాడండి అని చెప్తారు.ఇక ఆ వ్యక్తి లైన్లోకి వచ్చి స్కైప్‌లో కాల్ చేస్తాం.. %×ు% చెప్పి మీటింగ్‌కు అటెండ్ కావాలని బెదిరిస్తారు. ఇక మీరు విదేశాలకు డ్రగ్స్ తరలిస్తూ.. డబ్బులు సంపాదిస్తున్నారు. మీ ఖాతాల్లో ఆ నగదు జమ అవుతున్నట్లు మా వద్ద ఆధారాలు ఉన్నాయని భయపెట్టిస్తారు. ఇక బాధితుడు ఎలాగో ఆ తప్పు చేయలేదు కాబట్టి.. నాకు సంబంధం లేదు అని సదరు అధికారికి చెప్పేవరకు చూసి.. మెల్లిగా అసలు స్కెచ్ అమలు చేస్తారు. అయితే మీ అకౌంట్ నుంచి పెద్ద మొత్తంలో నగదు ట్రాన్స్ఫర్ చేయండి.. మళ్ళీ 15నిమిషాల్లో తిరిగి పంపిస్తాం.. ఈ ట్రాన్సాక్షన్‌ను మేము ఒకసారి పరిశీలిస్తామని వారి అకౌంట్ నెంబర్లు ఇస్తారు. ఒకవేళ ఎలాంటి సమస్య లేకపోతే విడిచిపెడుతామని చెప్తారు. ఈ విధంగా ఖాతాల్లో ఉన్న నగదు మొత్తం దోచేస్తున్నారు. ఒకవేళ ఖాతాలో నగదు లేకపోతే అప్పటికప్పుడు పర్సనల్ లోన్ అప్లై చేయించి.. ఆ నగదును కొట్టేస్తున్నారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఇదే తరహాలో లక్షల రూపాయల నగదును పోగొట్టుకున్నారు. %ూా% గుట్టకు చెందిన రమేష్ గౌడ్ సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం %టవఎ ఇ% నుంచి మీరు పార్శిల్ పంపిస్తున్నారని, అందులో డ్రగ్స్ ఉన్నాయని భయపెట్టి రూ.4,77,000 లను దోచేశారు. డిజిటల్ అరెస్టు చేస్తున్నామని.. ప్రోసిజర్ ఫాలో కావాలని చెప్పి బెంబేలెత్తించారు. దోషిగా మీరు ఉన్నారో లేదో తేల్చేందుకు నగదు ట్రాన్స్ఫర్ చేయాలని మాయ మాటలు చెప్పారు. అప్పటికప్పుడు అకౌంట్లో డబ్బులు లేకపోయినా.. క్రెడిట్ కార్డ్‌ల నుంచి విత్ డ్రా పెట్టించి మరీ నగదును దోపిడీ చేశారు. ఇక వెంకటేశ్వర కాలనీకి చెందిన రాజేష్ సైతం సాఫ్ట్ వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు సైతం ఇదే తరహా స్కెచ్‌తో సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారు. ఆయన ఖాతాలో నగదు లేకపోతే పర్సనల్ లోన్ అప్లై చేయించి మరీ రూ.10లక్షలు అప్పటికప్పుడు మాయం చేశారు. ఇదే కాకుండా క్లియరెన్స్ సర్టిఫికెట్ కోసం అదనంగా మరో రూ.2లక్షలు కాజేశారు.గంటల తరబడి డిజిటల్ అరెస్టుతో రాజేష్‌ను భయభ్రాంతులకు గురిచేశారు. డబ్బులు పంపిన తర్వాత తిరిగి రావడం లేదని ప్రశ్నించడంతో అసలు విషయం తెలిసి బాధితులు లబోదిబోమంటున్నారు. ఈ కొత్త తరహా సైబర్ మోసంపై రాజేష్ రూరల్ పోలీసు స్టేషన్లో, రాము గౌడ్ 2వ పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇలాంటి ఘటనలు జిల్లా కేంద్రంలో ఇంకా ఉన్నప్పటికీ పరువు పోతుందని బాధితులు బయటకు రావడం లేదు. చేయని తప్పులకు ప్రజలు భయపడవద్దని పోలీసులు సూచిస్తున్నారు. ఇలాంటి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. అనవసరంగా ఎవరికి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయవద్దని అసలు డిజిటల్ అరెస్టులు ఉండవని తేల్చి చెబుతున్నారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసుల సహకారం తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎప్పటికప్పుడు మోసాల రూట్ మార్చే ఈ సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఫోన్ చేసి కారణాలు ఏమి చెప్పిన..మనీ విషయానికి వస్తే అది సైబర్ వలగానే భావించాలి.

## జిల్లాలో ప్రశాంత వాతావరణంలో గ్రూప్-3 పరీక్ష



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 17 :**జిల్లాలో ప్రశాంత వాతావరణంలో గ్రూప్-3 పరీక్ష జరిగింది.పరీక్షా సరళని పరిశీలించి అక్కడ విధులలో ఉన్న అధికా రులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేసిన అదన పు ఎస్పీ భీమ్ రావు ఏర్పాటు చేసిన రూట్లలో సీఐ స్థాయి అధికారి ఇన్చార్జి గా ఉంటూ, ఎస్ఐ స్థాయి అధికారి ద్వారా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించడం జరిగింది. పరీక్షా జవాబు పత్రాల తరలింపులో ప్రత్యేక పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 17 :**ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను హనుమకొండ, వరంగల్, ములుగు, జనగామ, జయశం కర్ భూపాల్ పల్లి జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారదా, దివాకరా టి.ఎస్., రిజ్వాన్ బాషా షేక్, రాహుల్ శర్మ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శనివారం పరిశీలించారు.సీఎం పర్యటన రూట్ మ్యాప్ ను పరిశీలించారు. పర్యటన కు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సీఎం రాక మొదలుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనుల సమీక్ష, తిరిగి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, కుడా, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో విడత కంటి వైద్య శిబిరం



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) నవంబర్ 17 :**కేసీఆర్ ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమానికి ఆదర్శంగా తీసుకొని ఈ క్యాంప్ నిర్వహించడం జరిగింది అన్ని అన్నారు.కంటి శిబిరాని నిర్వహించి నాలుగు నెలల కావస్తుంది ప్రజల నుండి విశేష స్పందన రావడం చాలా సంతోషంగా ఉంది అన్ని అన్నారు ప్రజలకు సేవా చేయ డమే తమ అంతిమ లక్ష్యం నా ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు సేవా చేస్తూనే ఉంటా పేదరికం నిర్మూలనకై ముందడుగు వేస్తా ప్రజాక్షేమం కొరకు మరెన్నో కార్యక్ర మాలు రాబోయే రోజుల్లో చేస్తానని అన్నారు.కంటి ఆప రేషన్ కొరకు 400 మందికి పరీక్షలు నిర్వహించగా 120 మంది ఎంపిక కావడం జరిగిందని అన్నారు.

## మెడికల్ కాలేజీలో విద్యార్థికి గుండు కొట్టించిన అసిస్టెంట్ ప్రొఫెసర్




**ఖమ్మం ( మన వెలుగు ) నవంబర్ 17 :**ఖమ్మంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో మొదటి సంవత్సరం చదివే ములుగుకు చెందిన ఓ విద్యార్థి చైనా వారిలా కటింగ్ చేయించుకొని కాలేజీకి వెళ్ళాడు. అది చూసి సెకండ్ ఇయర్ విద్యార్థులు మెడికల్ కాలేజీలో చదువుతూ ఇలా కటింగ్ చేపించొద్దని చెప్పడంతో, ఆ విద్యార్థి సెలూన్‌కు వెళ్లి జుట్టు ట్రిమ్ చేయించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అసిస్టెంట్ ప్రొఫెసర్(సర్జన్) ఆగ్రహించి విద్యార్థిని సెలూన్‌కు తీసుకెళ్లి ఏకంగా గుండు గీయించాడు.. ఆ అసిస్టెంట్ ప్రొఫెసర్ బాయ్స్ హాస్టల్ యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆఫీసర్ కావడంతో, ర్యాగింగ్ నిర్మూలించాల్సిన ప్రొఫెసరే, ర్యాగింగ్ చేయడమేంటని విమర్శలు వచ్చాయి. విద్యార్థి ఫిర్యాదుతో అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను హాస్టల్ విధుల నుంచి తప్పించామని. ఈ ఘటనను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ దృష్టికి తీసుకెళ్లి విచారణకు ఫోర్‌మెన్ కమిటీని నియమించామని ప్రొఫెసర్ తెలిపారు.

## పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 17 :**బాసర మండలంలోని బిదరెల్లి గ్రామనికి చెందిన మస్నాజీ కొద్దీ రోజుల క్రితం ఆరోగ్యం బాగాలేని కారణంగా స్వర్గస్థులు అయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ఆదివారం వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అనంతరం సీఎం సహాయ నిధి ద్వారా వచ్చిన చెక్కులను మస్నాజీ 52,500 లను, చంద్రబాయి 32,500 చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందచేయటం జరిగింది.చెక్కులను మంజూ రు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు నిర్మల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట చైర్మన్ వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి లక్ష్మన్ రావు, ఫసి, మల్కాన్న,దిగంబార్ ,అలీ,బోర్రే గం గాధర్, నందు, సాయినాథ్, రాము మరియు గ్రామస్తులు ఉన్నారు.

# రైతు సంక్షేమాన్ని కోరేది కాంగ్రెస్ ప్రభుత్వం

**- గత ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించింది**

**- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు**



**కోరుట్ల ( మన వెలుగు ) నవంబర్ 17 :**ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమాన్ని కోరేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించిందని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సన్న రకాల వరి ధాన్యం పండించిన రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్ కచ్చితంగా ఇస్తామని తమ రాష్ట్ర మంత్రులు స్పష్టం చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి వరి ధాన్యం సేకరించిన వారంలోపే డబ్బులు చెల్లిస్తామన్నారు. సబ్ కమిటీ నివేదిక రాగానే రైతు భరోసా కూడా ఇస్తామని మంత్రులు స్పష్టం చేశారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రైతులకు చేస్తున్న లబ్ధి చూసి ఓర్వలేక మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ రైతులను రెచ్చగొడుతున్నారని, రైతుల కష్టాలపై మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు ఉచితంగా ఎరువులు పంపిణీ చేస్తామని మాట తప్పారని, దీనికి మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం సక్రమంగా ఏర్పాటు చేయక రైతులను గోసపెట్టుకున్నారని గుర్తు చేశారు. యాసంగిలో వర్షం కారణంగా ఎంతోమంది రైతుల ధాన్యం తడిచిపోతే కనీసం కొనుగోలు చేయకుండా రాక్షస ఆనందం పొందారని పేర్కొన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు రైతులకు అన్ని విధాలుగా లబ్ధి చేకూరుస్తామని తెలిపారు. రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల రెచ్చగొట్టే మాటలు విని రైతులు ఆగం కావద్దని, వారి మాటలను తిప్పి కొట్టాలని కోరారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు అనవసరంగా రైతులను, ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకొని అభివృద్ధి సంక్షేమానికి తమ ప్రభుత్వంతో సహకరించాలని హితవు పలికారు.

## ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుల పంపిణీ



ములుగు ప్రతినిధి( మన వెలుగు) నవంబర్ 17గోవిందరావుపేట మండల కేంద్రంలోని గోవిందరావుపేట, పసర, బుస్సాపుర్, చల్వాయి మరియు కర్లపల్లి గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స తీసుకున్న వారికి మందుల ఖర్చుల నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి చెక్కులు రాగా గోవిందరావు పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ గారు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిది లబ్ధిదారుల వివరాలు...సరోజన (60000/-) రూపాయ లు, భరత్ (60,000/-) రూపాయలు, ఎన్. సరస్వతి (37,500/-),(7,000/-), (23,500/-) రూపాయలు, శ్రీజ (42000/-) రూపాయలు, సర్దార్ సింగ్ (60,000/-) రూపాయలు, ఎస్. మేఘన (23,500/-) రూపాయలు, అజీమున్నిస (40,000/-) రూపాయలు, ఎస్తేర్ (55,000/ -) రూపాయలు, విజయ (7,000/-) రూపాయలు లబ్ధిదా రులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్, జిల్లా నాయకులు వేల్పుగొండ పూర్ణ, గ్రామ అధ్యక్షులు వెల్పుగొండ ప్రకాష్, మాజీ ఎంపీటీసీలు చాపల ఉమాదేవి - నరేందర్ రెడ్డి, గుండెబోయిన నాగలక్ష్మి - అనిల్ యాదవ్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు పడిదల సాంబయ్య, సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులు గుజ్జు వెంకన్న, జిల్లా నాయకులు సూరపనేని సాయిబాబు, జిల్లా నాయకులు దేపాక కృష్ణ, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన రవి, సింగిల్ విండో డైరెక్టర్ కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, మహిళా కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు సునీత, మహిళా కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షురాలు వసంత, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వేంకటేశ్వర రావు, బద్దం లింగారెడ్డి, గ్రామ ఉపాధ్యక్షులు పంగ శ్రీను, సింగాపురం కృష్ణ, పోరిక శాంత, మిరియాల దామోదర్ రెడ్డి, చెరుకుల సురేష్, కాసర్ల రాంబాబు, బండమీది అశోక్, మోహన్ రెడ్డి, బిక్షపతి, సామ శ్రీను, మణి, తుమ్మల శివ, ఎండి. మాజిత, గోపిదాసు వజ్రమ్మ, పగడాల మల్లారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 19న చలో హన్మకొండ





**- ప్రజాపాలన విజయోత్సవ భారీ**
**-బహిరంగ సభను విజయవంతం చేయాలి**
**- మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి**

**ములుగు ప్రతినిధి( మన వెలుగు) నవంబర్ 17**ఆదివారం గోవిందరావుపేట మండల కేంద్రంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి విచ్చేసి ఈనెల 19న మంగళవారం హన్మకొండ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నందు జరగనున్న ఇందిరా మహిళా శక్తి సదస్సు ప్రజా పాలన విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సభను విజయవంతం చేయాలని మహిళా నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భము గా రేగ కళ్యాణి మాట్లాడుతూ.. గత సంవత్సరం డిసెంబర్ 7కి తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలనను అంతం చేసి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజా పాలనకు శ్రీకారం చుట్టి సంవత్సరం పూర్తవుతున్న శుభ సందర్భంగా ఈ నెల 14 నుండి డిసెంబర్ 9 వరకు ప్రజా పాలన విజయో త్సవ సంబరాలు జరపాలని తెలంగాణ ప్రభుత్వం జారీ చేసింది. అందులో భాగంగా నవంబర్ 19న హన్మకొండ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నందు ప్రజా పాలన విజయోత్సవ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది అని, అట్టి సభకు మన ప్రియతమ నేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. హన్మకొండ సభకు భారీగా మహిళలు తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా పాలనలో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రత్ మహిళను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయాలనే కాంక్షతో సంవత్సర కాలంలో మహిళలకు అనేక పథకాలు రూపొందించడం జరిగింది అని ముఖ్యంగా డిసెంబర్ 9 న తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మహిళకు ఉచిత బస్ ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద పేదలకు 10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల ద్వారా అర్హులైన వారికి ఇండ్ల నిర్మాణం, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, డ్వాక్రా సంఘాలకు రుణాలు, ప్రతి జిల్లాలో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం ఇలా మహిళలు అన్ని రంగాల్లో ఎదిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని కావున ప్రతి మహిళ నవంబర్ 19 న జరిగే ఇందిరా మహిళా శక్తి సదస్సు ప్రజా పాలన విజయోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే ములుగు జిల్లాలోని మహిళా నాయకులు అందరూ ఐకమత్యంతో పని చేసి సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల మహిళా కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మూసి సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను తొలగించడం సరికాదు



**- భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎస్ రాజు**

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 17 :**మూసినది సుందరీ కరణ పేరుతో ప్రభుత్వం పేదల ఇళ్ళను తొలగించడం సరికాదని భారత సురక్ష సమితి నాయకులు అన్నారు. జగిత్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎస్ రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మూసి ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో నిరుపేదల ఇళ్లను కూలగొట్టి వాళ్లకు నిలువ నీడ లేకుండా చేసి రాక్షసానందం పొందుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేదలకు జీవితకాలం కల అయిన సొంత ఇంటిని కూల్చివేసి వారిని రోడ్లపాలు చేయడం సరికాదని అన్నారు. బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి మూసీ నది బాధితులకు న్యాయం జరగాలని కోరుతూ మూసీ నది వద్ద బస చేయడమే కాకుండా వారికి భరోసా కల్పించడం శుభ పరిణామం అని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా బాధితులకు తగిన న్యాయం చేసిన తర్వాతనే మూసి ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పుప్పాల సత్యనారాయన, వేముల పోచమల్లూ, నరేందులా శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, బండారి మల్లికార్జున్, రాజేశ్వర్ రావు, బషెట్టి దుబ్బరజం, ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమీక్ష సమావేశం





**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 17 :**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో పనిచేస్తున్న సూపర్వైజర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలకు(మగ) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి .డాక్టర్ గోపాలరావు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు .ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ .పవన్ కుమార్ డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్. రణధీర్ పాల్గొన్నారు సమీక్ష సమావేశాన్ని ఉద్దేశించి డిఎంహెచ్ఓ డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సహాయము అందడంలో పర్యవేక్షకుల పాత్ర అతి ముఖ్యమైనదని తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యసాధనలో పర్యవేక్షకులు సరైన పనితీరును అవలంబించకపోతే శాకాపురమైన చర్యలు ఉంటాయని తెలిపారు. లక్ష్య సాధన మరియు కాల పరిమితిని దృష్టిలో ఉంచుకొని నిర్దిష్టమైన సూక్ష్మ ప్రణాళికలను తయారు చేసుకొని వాటికి అనుగుణంగా క్రింది స్థాయి ఉద్యోగులను సమన్వయపరచుకొని, లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. జాతీయ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో ప్రతి వారంలో బుధ ,శని వారాలలో జరుగు టకా కార్యక్రమము లో లబ్ధిదారులైన పిల్లలను ముందస్తుగానే టీకాల సమయాన్ని తేదీని తెలియపరచి, టీకా లబ్ధిదారులైన పిల్లలు వచ్చేటట్లు ఆశా కార్యకర్తలకు మరియు ఆరోగ్య కార్యకర్తలను అవగాహన కల్పించాలని తెలిపారు. మాతో శిశు సంక్షేమ మరియు పోషణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు ఎక్కువగా అయ్యేటట్లు చూసే బాధ్యత పర్యవేక్షకులదే అని తెలిపారు. అదేవిధంగా అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమము మూడవ ఫేస్ వచ్చే ఫిబ్రవరి మాసం వరకు పూర్తి చేయాలని తెలిపారు వర్షాకాలము పూర్తి అయినప్పటికిని మలేరియా డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఆరోగ్య కార్యకర్తలను మరియు ఆశా కార్యకర్తలను ఉంచే బాధ్యత పర్యవేక్షకులదే అని తెలిపారు. టీబి కేసుల నమోదు మరియు స్క్రీనింగ్ లను పెంచేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో ముందస్తు సూక్ష్మ ప్రణాళికలను తయారు చేసుకుని టీబి రోగుల గుర్తించి వారికి మందుల పంపిణీ చేసి వ్యాధి వ్యాప్తిని అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మాస్ మీడియా ఆఫీసర్ సంపత్ ఏ ఎం ఓ దుర్గారావు డిపి హెచ్ఎంఓ శకుంతల డిపిఎం సాంబయ్య సంజీవరావు సత్యనారాయణ సబ్ యూనిట్ ఆఫీసర్స్ వెంకట్ రెడ్డి భూపాల్ రెడ్డి సాంబయ్య నాగేశ్వరరావు, డిస్టిక్ మెడిసిన్ స్టోర్ ఇంచార్జ్ వినోదర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పబ్లిక్ హెల్త్ నర్స్ లు, మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు, పర్యవేక్షకులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు వేడుకలలో పాల్గొన్న మంత్రి సీతక్క



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) నవంబర్ 17 :**ములుగు మండలం ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్ లో ములుగు పట్టణానికి చెందిన డాబా గణేష్ సోదరి వివాహానికి ములు గు మండలం మల్లం పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తిప్పరపు కిషన్ కూతురి సారి ఫంక్షన్ కు ములుగు పట్టణ కేంద్రానికి చెందిన మంత్రి సీతక్క డ్రైవర్ ఆకుల భరత కూతురి మొదటి పుట్టిన రోజు వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి సీతక్క. ములుగు పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి మనువడు మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్ కుమారుడు వేదాంత్ పుట్టిన రోజు వేడుకలకు హాజరై ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 27న భగత్ సింగ్ మేనల్లుడు పర్యటనను విజయవంతం చెయ్యండి



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) నవంబర్ 17 :**భగత్ సింగ్ మేనల్లుడు ఈ నెల 27న కుత్బుల్లాపూర్ మండలంలో జగద్గిరిగుట్ట, గాజులరామారంలో పర్యటన కు వస్తున్నారని కావున భగత్ సింగ్ అభిమానులు పార్టీల కు అతీతంగా హాజరు కావాలని నేడు అఖిల భారత యు వజన సమాఖ్య ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యతితీగా హాజరై ప్రసంగించారు. గతంలో భగత్ సింగ్ పేరు వింటేనే యువ కుల రక్తం ఊరకలు ఎక్కేదని, కాని నేడు ప్రపంచికరణ, సినిమాలో హీరో అంటే నలుగురిని తన్ని,ఒక అందమైన అమ్మాయి కోసం ఎదురుతిరిగి పెండ్లి చేసుకూనే వాడిని హీరో గా పరిచయం చేస్తూ ప్రజలకు అసలు హీరో లను పరిచయం చేస్తలేదని అందువల్ల నేడు విద్యార్థులకు, యువకులకు భగత్ సింగ్ చరిత్ర దూరం అయిందని కావున భగత్ సింగ్ చరిత్ర నేటి తరానికి , అందరికి తెలియచేసి అసలైన హీరో భగత్ సింగ్ అని చెప్పడానికి అఖిల భారత యువజన,విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన,వ్యక్తృత్వ,పాటల పోటీలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే నేడు భగత్ సింగ్ పుట్టిన కుటుంబంలో పుట్టి ఆయన వారసత్వాన్ని, లక్ష్యాలను ప్రజలకు తెలియచేస్తున్న వారి మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్ మన ప్రాంతానికి వస్తున్నారని కావున అందరూ పాల్గొని జయప్రదం చెయ్యాల్సిందిగా కోరారు.భగత్ సింగ్ బ్రిటిష్ వారికి క్షమాభిక్ష అడిగితే క్షమాభిక్ష రద్దు చేసే అవకాశం ఉన్నపటికి తన ఉద్దేశ్యం భారత దేశానికి స్వాతంత్రం కావాలి కానీ భగత్ సింగ్ ప్రాణాలు కాపాడుకోవడానికి కాదని క్షమాభిక్ష అడగకుండా ఉరి తాడును ముద్దాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్- సామ్రాజ్యవాదం నశించాలని నినాదాలిస్తూ మరణాన్ని ధైర్యంగా ఆహ్వానించారని అలాంటి వారి చరిత్ర తెలు సుకొని ప్రజలు దేశ భక్తి స్ఫూర్తిని పొంది, ధైర్యం తెచ్చు కోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహించా ల్సిన అవసరం ఉందని అలాగే ప్రతి ఒక్క సంస్థ ఇలాంటి చరిత్రను ప్రచారం చెయ్యాలని, వాటిని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమానికి అఖిల భారత యువజన సమాఖ్య కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షత వహించగా యువజన నాయకులు బాబు,రాం రెడ్డి,సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్,సహాయ కార్యదర్శి దుర్గయ్య, కార్యవర్గ సభ్యులు స్వామి,హరినాథ్, నర్స య్య,రాములు,శ్రీనివాస్,సహదేవ్ రెడ్డి,యువజన నాయ కులు యాగంటి,సిపిఐ నాయకులు ఇమామ్, జానకిరామ్, నర్సింహా,సోమయ్యా తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక వనభోజనాలు ఐక్యతను చాటుతుంది





## -మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు

**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) నవంబర్ 17 :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం హెచ్ఎంటి కాలనీ లోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వి.ఎం.ఆర్ కాపు సేవా సమితి వారి ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన మహెూత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడాతూ కార్తీక వనభోజనం కాపు కులసంఘం ఐక్యతను చాటిందన్నారు. ఇతర కులాల మాదిరి కాపు కులస్థులు అన్ని రంగాలలో ముందుండా లని పిలుపునిచ్చారు. ఏదైన సమస్య వచ్చిన అందరు కలిసికట్టుగా పోరాటం చేయాలని శ్రీశైలం గౌడ్ సూచిం చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లింగం రవి బిఎస్ఎన్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్, ఎస్ అర్జున్, చిన్న మణికంఠ, కోట సుధాకర్ ,కోట రామ్మోహన్, సతీష్ ,కిషోర్, వెంకట్ మరియు కాపు సంఘ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆ సమస్యలకు చక్కటి పరిష్కారం అంజీర పండ్లు..!

ప్రకృతి ప్రసాదాలైన పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో ఏ పండు ప్రత్యేకత దానిదే. దేని ప్రయోజనాలు దానివే. అదేవిధంగా అంజీర పండ్ల ప్రత్యేకత అంజీర పండ్లకే ఉన్నది. అంజీర పండ్లు లేదా అత్తి పండ్లను ప్రతి రోజూ తినడంవల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా ఎండిన అత్తి పండ్లను నానబెట్టి తినాలని వైద్యులు సిఫారసు చేస్తున్నారు. ఇలా తినడంవల్ల రక్తం ఉత్పత్తి పెరిగి, బలహీనత తొలగిపోతుందని చెబుతున్నారు. అంజీరా పండ్లతో ఇంకా ఎలాంటి లాభాలు ఉన్నాయో తెలుసుకుందాం..మలబద్ధకం సమస్యతో చాలామంది ఇబ్బంది పడుతుంటారు. సాధ్యమైనంత త్వరగా ఈ సమస్య తగ్గాలంటే రోజూ నానబెట్టిన అత్తిపండ్లను తినాలి. అత్తి పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రీ బయోటిక్‌లా పనిచేస్తుంది. రోజూ అంజీరా తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మల విసర్జన సులభమవుతుంది.అంజీర పండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. చర్మ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్‌లు సి, ఇ, ఎ కూడా దీనిలో ఉన్నాయి. అందేరూ అంజీర పండ్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. దీనివల్ల చర్మం యవ్వనంగా, ప్రకాశవంతంగా కనిపిస్తుంది.ఎముకలను పరిపుష్టం చేయడానికి కూడా అంజీర పండ్లు తోడ్పడుతాయి. నానబెట్టిన అత్తిపండ్లలో క్యాల్షియం, ఫాస్పరస్ ఎక్కువగా ఉండటంవల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. నానబెట్టిన అత్తి పండ్లను తినడంవల్ల శరీరంలో ఆక్సిడేషన్ ఒత్తిడి తగ్గుతుంది. డయాబెటిస్ ఉన్నవారు వీటిని కొద్ది మొత్తంలో తినవచ్చు. వీటివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా తగ్గుతాయి.

# మాజీ సర్పంచ్ కుమారుడి వివాహ వేడుకకు హాజరైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 17 :**పెళ్లి అనే బంధం బందు బాంధవ్యాలతో రెండు మనసుల ను కలిపే సంతోషాల వేదిక అని పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే బోయేజ్ , పెంటన్న యాదవ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్లో జరిగిన మాజీ సర్పంచ్ అరుణ శ్రీనివాస్ కుమారుడి వివాహ వేడుకకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ఎన్.జే బోయేజ్ , మాజీ మార్కెట్ యార్డ్ సభ్యులు పెంటన్న యాదవ్ , సుభాష్ , మోహన్ రెడ్డి , శ్రీరామ్ , సాయిరాం , రాముల యాదవ్ పాల్గొని శుభాయమాయమైన కల్యాణ వేదికలో నూతన వధూవరుల జంటను ఆశీర్వదించారు. పెళ్లి అనే మూడు ముళ్ల బంధంతో ఒకటయ్యే రెండు మనసులు నూతన దాంపత్య జీవితంలో పిల్లాపాపలతో కుటుంబ బాంధవ్యా లు పెంచుకుంటూ అంచలంచలుగా ఎదుగుతూ సంతోషం గా ఉండాలని భగవంతుని కోరుతూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ఎన్.జే బోయేజ్ , మాజీ మార్కెట్ యార్డ్ సభ్య లు పెంటన్న యాదవ్ , సుభాష్ , మోహన్ రెడ్డి , శ్రీరామ్ , సాయిరాం , రాముల యాదవ్ మిత్రులు బంధువులు మొదలైన వారు పాల్గొన్నారు.

# వరి మిషన్ లో పడి వ్యక్తి చేతులకు తీవ్రగాయాలు



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 17 :**లోకేశ్వరం మండలంలోని వరి మిషన్లో పడి ఓ వ్యక్తి చేతులకు తీవ్ర గాయాలయ్యాయి ఈ ఘటన ఆదివారం లోకేశ్వరంలో చోటు చేసుకుంది రాజేష్ తండకు చెందిన రాథోడ్ మిథున్ ట్రాక్టర్ తో పొలంలో గడ్డి కట్టలు కట్టెందు కు వెళ్లాడు, మిషన్లో కట్టలు కడుతుండగా చైన్ తెగిపో యింది దీంతో మిషన్ నడుస్తుండగానే దాన్ని సరి చేసేందు కు ప్రయత్నించాడు దెబ్బ తిన్నాయి గమనించిన స్థానికు లు వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్ కి తరలించారు.

# నేడు ధర్మాబాద్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక




**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 17 :**ముధోల్ లోకి అనుకొని ఉన్న మహారాష్ట్రలోని ధర్మాబాద్ లో ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. ధర్మాబాద్ లోని చత్రపతి శివాజీ చౌరస్తా నుంచి మొండ మార్కెట్, సాయిబాబా చౌక్, నరేందర్ చౌక్, మీదుగా నాగరాజ్ టాకీస్ వరకు రోడ్డు షో ఉంటుందని స్థానిక నాయకులు తెలిపారు అనంతరం నాగరాజ్ టాకీస్ వద్ద సభలో ఆయన కాంగ్రెస్ తరపున ప్రచారణ చేయనున్నారు సీఎం రేవంత్ రెడ్డి ధర్మాబాద్ రానుండటంతో నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన నిర్మల్ ఎస్పీ

## జిల్లా ఎస్పీ డా, జానకి షర్మిల



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 17 :**టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రూప్ -3 పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదివారం తనఖీ చేశారు పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పెరుగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పగడ్బందీగా బందోబస్తునిర్వహించాలని పోలీసులకు సూచించారు పరీక్షా కేంద్రాల వద్ద ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు

# మానవత్వాన్ని చాటుకున్న ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్




**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) నవంబర్ 17 :**కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిధులు నిర్వహించడమే కాదు మానవ త్వంలో కూడా ముందున్నారు సిఐ శ్రీనివాస్ ఆదివారం నిర్వహించిన గ్రూప్ 3 పరీక్షలు రాయడానికి జీడిమెట్ల లోని గౌతమి కళాశాలకు వచ్చిన విద్యార్థిని తన ఎగ్జామ్స్ సెంటర్ వేరే చోట ఉండడంతో బాలానగర్ లోని గీతాంజలి కళాశాల అని తెలుసుకుని ఇబ్బంది పడుతుండగా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌కు విషయం వెల్లడించగా వెంటనే స్పందించి తన వాహనంలో విద్యార్థిని తీసు కెళ్లి సమయానికి పరీక్ష కేంద్రానికి చేర్చారు.సకాలంలో స్పందించి, జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు చేసిన సహాయా నికి పలువురు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.


మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
సోమవారం19 నవంబర్ 2024

# స్వయంభువుడు తాడ్ బండ్ వీరాంజనేయుడు

**భాగ్యనగరంలో ఏటా నిర్వహించే హనుమాన్ జయంతి వేడుకల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. స్వామివారీ సేవలతో మొదలయ్యే ఈ వేడుకలు శోభాయత్రతో ఘనంగా ముగుస్తాయి. ఏటా చైత్ర పౌర్ణమిరోజు హన్ మాన్ (చిన్నజయంతి), వైశాఖ బహుళదశమినాడు (పెద్ద హనుమాన్) జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. లక్షలాది దీక్షాపరులు, భక్తులు స్వామివారిని దర్శించుకొని తరిస్తారు. ముఖ్యంగా పెద్ద హన్ మాన్ జయంతి సందర్భంగా మూడురోజుల పాటు హెూమం యాగాదులు నిర్వహిస్తారు. నేడు పెద్ద హనూమాన్ జయంతి ఈ సందర్భంగా సికింద్రాబాద్ లోని సిక్ విలేజ్ లో ఉండే ప్రముఖ హనూమాన్ టెంపుల్ తాడ్ బండ్ వీరాంజనేయస్వామి దేవాలయం పై ప్రృతేక కథనం.**







– తాడ్ బండ్ ప్రాంతంలో నెలకొన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయం స్వయంభువుడని ప్రతీతి. మొగలులు, రాజపుత్రులు, కుతుబ్ షాహీలు ఈ దేవాలయం కోసం కొన్ని అభివృద్ధి పనులు చేసినట్లు చెబుతుంటారు.

– ఇక్కడ ఉన్న మరో ప్రత్యేకత ఏంటంటే... హనూమాన్ వైవాహిక జీవితానికి సంబంధించిన విశేషాలు శిలాఫలకం పై ఉంటుంది. నవ వ్యాకరణంలో చివరి నాలుగు అంకాలను పూర్తి చేయాలంటే ఖచ్చితంగా గృహస్తుడై ఉండాలని, ఇందుకోసం తన కమార్తె సువర్చలను వివాహం చేసుకోవాలని స్వామివారికి గురువైన సూర్యుడు సూచిస్తాడు. ఇందుకు అంగీకరించిన ఆంజనేయుడు ఆమెను వివాహమాడతాడు. కానీ, ఆపై బ్రహ్మచారిగానే కొనసాగాడు. ఇక సువర్చల స్వామివారి ధ్యానంలోనే తన శేష జీవితాన్ని గడిపేస్తుంది. ఇక్కడ వీరిద్దరి ప్రతిమలు ఇక్కడ మనకు గోచరిస్తాయి.

– గర్భాలయం మొత్తంను గ్రానైట్ రాయితో నిర్మించారు. ముఖమండపం విశాలంగా ఉంటుంది. విమాన గోపురం, మహారాజ గోపురాలతో శోభాయమానంగా ఉంటుంది.

– 40 రోజులపాటు జరిగే మండల దీక్షలు, మండల ప్రదక్షిణాలు, మండల అభిషేకాల కోసం తెలుగు రాష్ట్రాల నుంచే కాదు, పొరుగు ప్రాంతాల నుంచి కూడా భక్తులు ఈ దేవాలయానికి వస్తుంటారు. మండల ప్రదక్షిణాలు మరియు పూజల కోసం ప్రత్యేకంగా నలభై రోజులపాటు ఇక్కడే ఉండాలని కోరుకుంటారు.

– భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాకులు పలు సత్రాలను నిర్మించారు. సత్రాలతో పాటు భోజనశాలలు తదితర సౌకర్యాలు ఈ మందిరంలో భక్తుల కోసం ఏర్పాటు చేశారు.

– ఈ ఆలయం రజత, బంగారు జూబ్లీ ఉత్సవాలను కూడా జరుపుకుంది

– ప్రతి మంగళ, శనివారాలలో ఇక్కడ కోలాహలం మాములుగా ఉండదు. వేల సంఖ్యలో స్వామివారి దర్శనార్థం తరలివస్తుంటారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది అన్ని రకాల వసతులను విస్తృతంగా ఏర్పాటు చేస్తారు.

– వాహన పూజకు ఈ ఆలయం బాగా ఫేమస్.

– తక్కువ సొమ్ముతో పెళ్ళి వేడుకలు, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు నిర్వహించుకునేందుకు ఓ కళ్యాణ మండపం కూడా ఉంది. కళ్యాణ మండపం అద్దెకు తీసుకున్నవారికి అధిక గదులు కేటాయిస్తారు. (కళ్యాణ మండపం బుకింగ్ కోసం : శ్రీ క్యాస లక్ష్మీ నారాయణ, ట్రస్టీ ఫోన్ నెం: 040 – 656 41 658. గదుల కేటాయింపుల కోసం ఫోన్ నెం. 040 –664 99 966, 98490 18297)

దర్శన వేళలు :

– ప్రతిరోజూ (మంగళ, శనివారాలలో తప్ప) ఉదయం 5. 00 గంటల నుండి 11.30 వరకు, సాయంత్రం 4.00 గంటల నుండి 8.30 వరకు.– మంగళవారం ఉదయం 4.00 గంటల నుండి 12.00 వరకు, సాయంత్రం 4.00 గంటల నుండి 9.00 వరకు

– శనివారం ఉదయం 4.00 నుండి 12.30 వరకు

**మంగళ, శనివార అభిషేకాల సమయం :**

– అభిషేకం ఉదయం 4.00గంటలకు

– మిగతా రోజులలో అభిషేకం ఉదయం 5.00 గంటలకు. (అభిషేకం తరువాత సింధూర అలకారం మరియు విశ్వరూప అలంకారం ఉంటాయి)

వాహన పూజ మరియు అర్చన సమయ వేళలు :

– ప్రతిరోజూ (మంగళ, శనివారాలు తప్ప) ఉదయం 8.30 గంటల నుండి 11.00 వరకు తిరిగి సాయంత్రం 4.30 గంటలనుండి 8.00 వరకు– మంగళవారం ఉదయం 8.30 గంటలనుండి 11.30 వరకు, సాయంత్రం 4.30 గంటలనుండి 8.30 వరకు.– శనివారం ఉదయం 8.30 గంటలనుండి 11.30 వరకు, సాయంత్రం 4.30 గంటలనుండి 10.00 వరకు.హనూమాన్ జయంతి సందర్భంగా భక్తులు కోలాహలంగా నిర్వహించే శోభాయాత్ర ఈ తాడ్ బండ్ ఆలయం వద్దే ముగుస్తుంది. దీంతో ఇక్కడ పోలీసులు ప్రత్యేకమైన నిఘాతోపాటు గట్టి భద్రత చర్యలు తీసుకుంటారు.

# రాశిఫలాలు




**మేషం**
ఇతరులతో గౌరవించబడే ప్రయత్నంలో సఫలమవుతారు. కుటుంబపరిస్థితులు సంతృప్తికరంగా లేకపోవడంతో మానసిక ఆందోళన చెందుతారు. ప్రతిపని ఆలస్యంగా పూర్తిచేస్తారు. వృత్తిరీత్యా జాగ్రత్తగా ఉండటం మంచిది. విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

**వృషభం**
విందులు, వినోదాలకు దూరంగా ఉండట మంచిది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. మానసిక ఆందోళనతో ఉంటారు. కుటుంబంలో మార్పును కోరుకుంటారు. ప్రతి చిన్న విషయంలో ఆటంకాలు ఎదురవుతాయి. ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం.

**మిథునం**
తోటివారితో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త వహించడం మంచిది. వ్యాపార మూలకంగా ధననష్టం కలిగే అవకాశాలు ఉన్నాయి. వృధా ప్రయాణాలు ఎక్కువ చేస్తారు. కుటుంబ విషయాల్లో అనాసక్తితో ఉంటారు. స్త్రీలు విశ్రాంతి తీసుకోవడం అవసరం.

**కర్కాటకం**
ప్రయాణాలు ఎక్కువగా చేయాల్సి వస్తుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. అనవసరంగా డబ్బు ఖర్చవడంతో ఆందోళన చెందుతారు. విదేశయాన ప్రయత్నాలకు మార్గం సుగమమవుతుంది. ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించక తప్పదు.

**సింహం**
నూతన గృహకార్యాలపై శ్రద్ధవహిస్తారు. ఆకస్మిక ధనలాభంతో ఆనందిస్తారు. బంధు, మిత్రులతో కలిసి విందు, వినోదాల్లో పాల్గొంటారు. దైవదర్శనం చేసుకుంటారు. భక్తిశ్రద్ధలు అధికమవుతాయి. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరింపబడతాయి.

**కన్య**
ఆకస్మిక ధనలాభంతో రుణబాధలు తొలగిపోతాయి. సమాజంలో మంచిపేరు సంపాదిస్తారు. ఇతరులు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకోవడానికి కృషిచేస్తారు. స్త్రీలు, బంధు, మిత్రులను కలుస్తారు. కుటుంబపరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి.

**తుల**
ఆకస్మిక ధనలాభం ఉంటుంది. కుటుంబం అంతా సంతోషంగా కాలక్షేపం చేస్తారు. ప్రయత్నకార్యాల్లో దిగ్విజయాన్ని పొందుతారు. ఒక ముఖ్యమైన పని పూర్తికావడంతో మిక్కిలి ఆనందిస్తారు. కీర్తి, ప్రతిష్ఠలు పొందుతారు. శాశ్వత పనులకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం**
మీ పరాక్రమాన్ని ఇతరులు గుర్తిస్తారు. శతృబాధలు తొలగిపోతాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. మిక్కిలి ధైర్య, సాహసాలు కలిగి ఉంటారు. సూక్ష్మబుద్ధితో విజయాన్ని సాధిస్తారు.ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. ఆకస్మిక లాభాలు ఉంటాయి.


**ధనుస్సు**
ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. పోట్లాటలకు దూరంగా ఉండటం మంచిది. అనారోగ్య బాధలను అధిగమించడానికి ఔషధసేవ తప్పదు. స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో తొందరపాటు పనికిరాదు. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. సోదర వైరం కలిగే అవకాశం ఉంటుంది.

**మకరం**
కుటుంబ కలహాలు దూరమవుతాయి. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. వృథా ప్రయాణాల వల్ల అలసట చెందుతారు. చెడు పనులకు దూరంగా ఉండటం మంచిది. అందరితో స్నేహంగా ఉండటానికి ప్రయత్నించాలి. ఆర్థిక ఇబ్బందులు స్వల్పంగా ఉంటాయి.

**కుంభం**
కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. వేళప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలం వల్ల కొన్ని ఇబ్బందులెదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. పిల్లలపట్ల ఏమాత్రం అశ్రద్ధ పనికిరాదు.

**మీనం**
కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. సహనంవహించడం అన్నివిధాలా మేలు. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోండి. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తపడటం మంచిది. అనవసర ధనవ్యయంతో రుణప్రయత్నాలు చేయాల్సి వస్తుంది.

# హడావుడిగా స్నానం చేయడం సరైంది కాదు!



ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతిఒక్కరికి స్నానం ఎలా చేయాలోనన్న విషయం అస్సలు తెలియదు. హడావుడిగా బాత్‌రూమ్‌లోకి వెళ్లడం, అలా నాలుగు మగ్గులు ఒంటి మీద నీళ్లు చల్లుకుని స్నానం అయ్యిందనిపించుకుని పనులకు బయలుదేరడం.. ఇలా చాలామంది చేస్తుంటారు. మరికొంత మంది అసలు మొత్తం శరీరం తడవకుండానే స్నానం అయిపోయిందనిపిస్తుంటారు. అయితే.. ఈ విధంగా స్నానం ఆచరించడం ఏమాత్రం సరైంది కాదని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. స్నానం ఆచరించుటకు సరైన విధి వుంది. దాని ప్రకారం నడుచుకుంటేనే స్నానం ఆచరించినట్లవుతుంది. దీని గురించి తెలుసుకోవడం కంటే.. మరో విషయాన్ని తెలుసుకోవాల్సి వుంది. స్నానాలు పలురకాలుగా వుంటాయి. అవేమిటంటే.. సముద్రస్నానం : స్నానాలన్నింటిలో ఇది ఎంతో శ్రేష్టమైంది. ఎందుకంటే ఆ నీటిలో ఉప్పు ఉంటుంది. ఉప్పు వలన శరీరంలోని మలినాలు పూర్తిగా నశించి.. శుభ్రం అవుతారు. అప్పుడు ఎంతో హాయిగా అనుభూతి పొందుతారు. నదీ స్నానం : సముద్ర స్నానం తర్వాత ఉత్తమమైంది నదీ స్నానం. ఉదయాన్నే నదీ స్నానం చేయటం వలన చర్మరోగాలు దరిచేరవు. నదులు కొండలూ, కోనలు, చెట్లూ అడవుల గుండా ప్రవహించడం వలన వాటిలో ఎన్నోఔషధ విలువలు చేరుతాయి. అందకే నదీ స్నానం ఆరోగ్యదాయకం అని చెప్తారు. పుష్కర స్నానం : పుష్కర సమయంలో స్నానం చేయడం వలన స్త్రీ, పురుషుల చేత పుట్టినప్పటి నుంచీ చేయబడిన పాపం తొలిగిపోతుంది అని నమ్మకం. ఆ సమయంలో మనమే కాదు, ముక్కోటి దేవతలు నదిలో స్నానం ఆచరించి తరిస్తారని భక్తుల విశ్వాసం. ఇంట్లో స్నానం : పుష్కరస్నానం తర్వాత వచ్చేది ఇంట్లో చేసే స్నానం. ఎక్కువ వేడిగానీ, బాగా చల్లగా ఉన్న నీటితో గానీ స్నానం చేయకూడదు. గోరువెచ్చటి నీటితో స్నానం చేయటం వలన శరీరానికి హాయి చేకూరుతుంది. రోగులు, చిన్నపిల్లలు దీనికి మినహాయింపు. హడావుడిగా కాకుండా ఒక పద్ధతిలో స్నానం ఆచరించాల్సి వుంటుంది.స్నానం చేయటం అనేది ఒక విధి మాత్రమే అనుకుని ముగించుట కన్నా అది ఒక భోగంలా సంతృప్తిగా అనుభవించుట నేర్చుకోవాలి. అందుకే ఆనాడు స్నానఘట్టాలు, స్నాన గదులకు మన వారు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి వుంటారు.

# శనీశ్వరుడి ప్రత్యేకతలు



హిందూ సంస్కృతీ, సంప్రదాయాలలో శనిగ్రహానికి విశిష్టమైన ప్రాధాన్యత వుంది. కాలమానప్రకారం చంద్రడు పక్షంలోని పదమూడవ రోజును త్రయోదశి అని అంటారు. ఇది సంవత్సరంలో పన్నెండుసార్లు వస్తుంది. ఇందులో కొన్నింటికి హిందూ ధర్మంలో ప్రత్యేక విశిష్టత వుంది. శనికి త్రయోదశి అంటే చాలా ఇష్టం. అందుకే శనివారంనాడే శనిగ్రహానికి పూజలు నిర్వహిస్తారు. ఏ త్రయోదశి అయితే శనివారంరోజు సంభవిస్తుందో.. ఆరోజున శని విగ్రహాన్ని “శనీశ్వరుడి”గా పిలుచుకుంటారు. ఇటువంటి సమయంలో శని మానవులు కోరుున్న యోగాలను అందించి, మూడు దోషాలను దూరం చేస్తాడని ప్రజలు విశ్వసిస్తారు. మొత్తం నవగ్రహాలకు ఈ శనీశ్వరుడు అధిపతి. పురాణాలప్రకారం త్రయోదశినాడు శనైశ్చరుని భక్తితో ఆరాధించిన వారికి ఎటువంటి అవాంతరాలు కలగుండా.. వారికి శుభం జరుగుతుందని తెలిపి వుంది. భూమి సూర్యుని చుట్టూ తిరగడానికి 24 గంటలు పడుతుంది. అదే శనిగ్రహం సూర్యుని చుట్టూ తిరగడానికి ఏకంగా 30 సంవత్సరాల కాలం పడుతుంది. అందుకే శనిగ్రమాన్ని “మందుడు” అని మహర్షులు పేరు పెట్టారు. అంతేకాదు... శనిగ్రహుడు జీవరాసులను సత్యమార్గంలో నడిపించడానికి అవతరించాడని కూడా వారు పేర్కొంటున్నారు. సాధారణంగా చాలామంది శని పేరు వినగానే అందరూ భయపడిపోతారు. ఆందోళనలకు గురి అవుతుంటారు. అయితే ఆయన్ని భక్తితో శ్రద్ధగా కొలిస్తే.. సకలఐశ్వర్యాలతోపాటు శుభాలను ప్రసాదిస్తాడని నమ్ముతారు. శనివారం

– త్రియోదశినాడు నల్లటి దుస్తులు ధరించి, శనిస్వామికి నువ్వులనూనెతో అభిషేకం చేయిస్తే సంతోషిస్తాడని భక్తులు నమ్ముతుంటారు. మందపల్లి మందుడు :తూర్పుగోదావరి జిల్లాలోని కొత్తపేట మండలంలో మందపల్లి అనే గ్రామం వుంది. ఈ గ్రామంలోనే ప్రాచీనమైన శనీశ్వరాలయం వుంది. ఈ ఆలయానికి దగ్గరలోనే ధండిచి మహర్షి ఆలయం కూడా వుంది. పురాణాల ప్రకారం.. ధండిచి మహర్షి అసురులను చంపడానికి ఇంద్రుడికి తన వెన్నుముకను దానంగా ఇచ్చాడు. మందపల్లి శనీశ్వర స్వామి ఇతర ఆలయాలకు కాస్తంత భిన్నం. శత్రు, రోగ, రుణ బాధల నుంచి విముక్తి కోసం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. జాతక చక్రంలో శనితో సమస్యలున్నవారు కూడా వస్తుంటారు.పూర్వం అశ్వత్థ్, పిప్పలాదులనే రాక్షసులు ఈ ప్రాంతంలో తపస్సు చేసుకునే మునులను సంహరించి వారిని భక్షించేవారట. అప్పుడు వారంతా వెళ్లి అక్కడే పరమేశ్వరుని తపస్సులో ఉన్న శనీశ్వరునితో మొరపెట్టుకున్నారట. వారి ఆవేదనలను విన్న శనీశ్వరుడు ఆ రాక్షసులను హతమార్చాడు. అసుర సంహారం వల్ల కలిగిన బ్రహ్మహత్యాపాతకాన్ని నివారించుకునేందుకు మందపల్లిలో శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశాడట. అప్పట్నుంచి ఆ ఆలయం శనైశ్చర క్షేత్రంగా పేరుపొందింది. అర్ధాష్టమశనితోనూ బాధపడేవారు ఈ స్వామికి తైలాభిషేకం జరిపిస్తే అవన్నీ తొలగిపోతాయని ప్రతీతి. ఇటీవలే కర్ణాటకలోని ఉడుపిలో దేశంలోనే అతిపెద్దదైన శనీశ్వరుడి విగ్రహాన్ని (23 అడుగులు) ఆవిష్కరించారు.